www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



3

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 208 శనివారం 21 - 12 - 2024 ఎడిటర్ : పి. జయరాం పేజీలు : 8 వెల : 4

# తండ్రీకొడుకులను శిక్షించాలి








- ధరణితో వేలాది ఎకరాలు బదిలీ
- రైతుల భూముల సమాచారాన్ని విదేశీయుల చేతుల్లో పెట్టారు
- అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు

తొలిఅడుగు, హైదరాబాద్ : గత కేసీఆర్ ప్రభుత్వం ధరణి పోర్టల్‌ను తీసుకొచ్చింది ప్రజల భూ సమస్యలు తీర్చడం కోసం కాదని, వేలాది ఎకరాలను కబ్జా చేసేందుకని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ధరణి పేరుతో కేసీఆర్, కేటీఆర్ రాష్ట్రంలోని

2

## ముగిసిన పార్లమెంట్ శీతాకాల సమావేశాలు



తొలిఅడుగు, న్యూఢిల్లీ : పార్లమెంట్‌లో శీతాకాల సమావేశాలు నేటితో (శుక్రవారం) ముగిశాయి. విపక్ష సభ్యుల ఆందోళనల నేపథ్యంలో ఉభయసభలను నిరవధికంగా వాయిదా వేశారు. అంబేద్కర్‌పై కేంద్ర హెూంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై విపక్ష ఎంపీలు నిరసన వ్యక్తం చేస్తుండగానే స్పీకర్ ఓం బిర్లా లోక్ సభ ను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు

2

## లోక్‌సభలో 65 గంటలు వృథా



తొలిఅడుగు, న్యూఢిల్లీ : పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో ఉభయ సభల్లోనూ విలువైన సమయం వృథా అయ్యింది. లోక్‌సభ భారీ అంతరాయాలను ఎదుర్కొంది. మూడవ సెషన్‌లో 65 గంటలు, మొత్తం మూడు సెషన్‌లలో కలిపి 70 గంటలకు పైగా సమయాన్ని

2

## కేటీఆర్‌కు నిజాయితీ లేదు




తొలిఅడుగు, హైదరాబాద్ : కేటీఆర్ తన సమస్యను రాష్ట్ర ప్రజల సమస్యగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని మంత్రి సీతక్క ధ్వజమెత్తారు. కేబినెట్ ఆమోదం తీసుకొని ఈ కార్ రేస్‌కు మాజీ మంత్రి కేటీఆర్ డబ్బులు చెల్లించారా అని ప్రశ్నించారు. ఇవాళ(శుక్రవారం) మీడియాతో మంత్రి సీతక్క చిట్‌చాట్ చేశారు. ప్రభుత్వం అనుమతి లేని అంశానికి సభలో చర్చ ఎందుకు అని నిలదీశారు. గవర్నర్ క్లియరెన్స్ ఇచ్చిన కేసుకు సభలో చర్చ అవసరం లేదని స్పష్టం చేశారు. పార్లమెంట్‌లో అంబేద్కర్‌ను, అసెంబ్లీలో దళిత

2

## రికార్డ్‌లు క్రియేట్ చేసిన హైదరాబాద్ మెట్రో



తొలిఅడుగు, హైదరాబాద్ : హైదరాబాద్ మెట్రో రైలు కొద్దికాలంలోనే విశేష ప్రజాదరణ పొందింది. ట్రాఫిక్, కాలుష్య రహితమైన ప్రయాణాన్ని అందిస్తూ విభిన్నవర్గాలకు చేరువైంది. ప్రయాణికులకు మెరుగైన రవాణా అందిస్తూ రికార్డ్‌లు క్రియేట్ చేస్తోంది. నిత్యం 5 లక్షల మందికి పైగా ప్రయాణికులను తమ గమ్యస్థానాలకు చేరవేస్తోంది హైదరాబాద్ మెట్రో. ఏడేళ్లు పూర్తి చేసుకున్న హైదరాబాద్ మెట్రో ఎన్నో మైలురాళ్లను క్రియేట్ చేసింది. ఏడేళ్ల క్రితం భారత ప్రధాన

2


## బాలిస్టిక్ క్షిపణి టెక్నాలజీ అభివృద్ధి చేస్తున్న పాకిస్థాన్



తొలిఅడుగు, న్యూఢిల్లీ : పాకిస్థాన్ తీరుపై అమెరికా శ్వేతసౌధం ఆందోళన వ్యక్తం చేసింది. అత్యాధునిక క్షిపణి టెక్నాలజీని పాకిస్థాన్ డెవలప్ చేస్తున్నట్లు వైట్‌హౌజ్ సీనియర్ అధికారి ఒకరు పేర్కొన్నారు. సుదీర్ఘ దూరం ప్రయాణించే బాలిస్టిక్ క్షిపణులను కూడా

2


## అభివృద్ధికి 800 మిలియన్ డాలర్ల రుణం..!



తొలిఅడుగు, అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి నగర అభివృద్ధికి రుణం ఇచ్చేందుకు ప్రపంచబ్యాంకు అంగీకరించింది. అలాగే అమరావతిని ప్రధాన ఆర్థిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు 800 మిలియన్ డాలర్ల రుణం మంజూరు చేసినట్లు గురువారం ప్రపంచ బ్యాంకు వర్గాలు తెలిపాయి. గురువారం జరిగిన ప్రపంచ బ్యాంకు బోర్డు డైరెక్టర్ల సమావేశంలో 'అమరావతి ఇంటిగ్రేటెడ్ అర్బన్ డెవలప్

2

## వారం రోజుల వరకూ కేటీఆర్‌ను అరెస్టు చేయెద్దు



తొలిఅడుగు, హైదరాబాద్ : ఫార్ములా-ఈ కార్ రేసు కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు భారీ ఊరట లభించింది. వారం రోజుల వరకూ కేటీఆర్‌ను అరెస్టు చేయెద్దని తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఏసీబీ తన దర్యాప్తును కొనసాగించవచ్చని హైకోర్టు తెలిపింది. ఈనెల 30 లోగా రాష్ట్ర ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణ ఈనెల 27కి

2

## ముగిసిన పార్లమెంట్ శీతాకాల సమావేశాలు

మొదటి పేజీ తరువాయి

ప్రకటించారు. ఆ సమయంలో ప్రధాని మోదీ కూడా సభలో ఉన్నారు. వన్ నేషన్, వన్ ఎలక్షన్ బిల్లుపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన జాయింట్ పార్లమెంటరీ కమిటీలో 12 మంది రాజ్యసభ సభ్యులకు చోటు కల్పించాలని కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ మేఘ్వాల్ ప్రవేశపెట్టిన తీర్మానానికి రాజ్యసభ ఆమోదం తెలిపింది. ఆ తర్వాత అమిత్ షా వ్యాఖ్యలపై సభలో విపక్ష ఎంపీలు నిరసనకు దిగడంతో రాజ్యసభను నిరవధికంగా వాయిదా వేశారు. దాంతో పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఇవాళ్టితో ముగిసినట్లయ్యింది. ఇవాళ ఉదయం ఉభయసభల ప్రారంభానికి ముందు పార్లమెంట్ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహం వద్ద .. ఇండియా కూటమి ఎంపీలు నిరసన చేపట్టారు. అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను వారు తప్పుపట్టారు. షా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్‌ను అవమానించిన షా రాజీనామా చేయాలన్నారు.

## రికార్డ్‌లు క్రియేట్ చేసిన హైదరాబాద్ మెట్రో

మొదటి పేజీ తరువాయి

మంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రారంభమైన హైదరాబాద్ మెట్రో రైలులో ఇప్పటివరకు 63 కోట్ల మందికి పైగా ప్రయాణం చేశారు. సగటున ప్రతిరోజు 4.75 లక్షల మంది మెట్రో ప్రయాణం చేస్తుండగా.. గరిష్టంగా 5.63 లక్షల మంది ప్రయాణికులుగా జర్నీ చేసినట్లు గణాంకాలు చెబుతున్నాయి. మెట్రో ప్రాజెక్టుల్లో ఢిల్లీ మెట్రో ప్రథమ స్థానంలో ఉంటే.. హైదరాబాద్ మెట్రో మూడోస్థానంలో కొనసాగుతోంది. పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టంలో మెట్రో రైళ్లు బ్యాక్ బోన్‌గా ఉంటున్నాయి. ప్రారంభంలో మెట్రో ప్రయాణాలపై అంతగా ఆసక్తి చూపని నగరవాసులు.. ఆ తర్వాత మెల్ల మెల్లగా మెట్రో ప్రయాణం వైపు మ్నొగ్గు చూపారు. ప్రస్తుతం ఎల్బీనగర్–మియాపూర్, నాగోల్–రాయదుర్గం, జేబీఎస్–ఎంజీబీఎస్ మూడు కారిడార్లలో సేవలందిస్తోంది హైదరాబాద్ మెట్రో. ప్రస్తుతం మూడు కారిడార్లలోనూ ప్రయాణికుల రద్దీ ఎక్కువగానే ఉంటోంది.

హైదరాబాద్ మహానగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యను అధిగమిస్తూ, వేగంగా ప్రయాణించేందుకు ఎక్కువ శాతం మెట్రోను ఆశ్రయిస్తున్నారు. వీరితోడు ఉద్యోగులు, విద్యార్థులు సైతం ప్రయాణాలకు ఇష్టపడుతున్నారు. దీంతో మెట్రో రైలులో సైతం విపరీతమైన రద్దీ ఏర్పడుతోంది. బిజినెస్ వేళల్లో కనీసం కాలు నిలపలేని పరిస్థితి. ప్రస్తుతం ట్రైన్లలో కూర్చుని ప్రయాణాలు చేసేందుకు ఏమాత్రం అవకాశం దొరకడం లేదు. ఈ క్రమంలోనే మెట్రో కంపార్ట్‌మెంట్ల సంఖ్య



పెంచాలని ప్రయాణికులు ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. మెట్రో ప్రయాణికుల రద్దీపై రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు అసెంబ్లీలో కీలక ప్రకటన చేశారు. ప్రయాణికుల సౌకర్యార్థం మెట్రో కోచ్‌ల సంఖ్యను పెంచే యోచనలో ఉన్నట్లు తెలిపారు.

## లోక్‌సభలో 65 గంటలు వృథా

మొదటి పేజీ తరువాయి

కోల్పోయింది. నవంబర్ 25న ప్రారంభమైన పార్లమెంటు శీతాకాల సమావేశాలు మూడు విడతలుగా కొనసాగాయి. డిసెంబర్ 19న లోక్‌సభలో గొడవ, ప్రతిపక్ష ఎంపీల నిరసనల నేపథ్యంలో పార్లమెంటు సమావేశాలు ఆకస్మికంగా ముగిశాయి. శుక్రవారం ఉభయ సభలూ నిరవధికంగా వాయిదాపడ్డాయి. కాగా, అధికారిక సమాచారం ప్రకారం లోక్‌సభ మొదటి సెషన్‌లో 5 గంటల 37 నిమిషాలు వృథా అయ్యాయి. రెండవ సెషన్‌లో గంటా 53 నిమిషాలు, ముగింపు సెషన్‌లో ఆశ్చర్యకరంగా 65 గంటల 15 నిమిషాలు లోక్‌సభ కోల్పోయింది. లోక్‌సభ తొలి సెషన్‌లో ఏడు, రెండో సెషన్‌లో 15, మూడో సెషన్‌లో 20 సమావేశాలు జరిగాయి. తొలి సెషన్‌లో ఏడు గంటలు, రెండో సెషన్‌లో 33 గంటలకుపైగా, మూడో సెషన్‌లో 21.7 గంటలపాటు చర్చల్లో ఎంపీలు పాల్గొన్నారు. మరోవైపు రాజ్యసభ తొలి సెషన్‌లో 34.16 గంటల పాటు చర్చ జరిగింది. రెండో సెషన్‌లో చర్చా సమయం 115.21 గంటలకు పెరిగింది. అయితే మూడవ సెషన్‌లో చర్చల సమయం 62 గంటల కనిష్టస్థాయికి పడిపోయింది.

## అభివృద్ధికి 800 మిలియన్ డాలర్ల రుణం..!

మొదటి పేజీ తరువాయి

మెంట్ ప్రోగ్రామ్' కింద 800 మిలియన్ డాలర్ల రుణం మంజూరు చేయాలని నిర్ణయించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే పర్యావరణ హిత అభివృద్ధి కేంద్రంగా అమరావతిని రూపుదిద్దుతారు. ప్రస్తుత, భవిష్యత్ పౌరుల స్థితిగతులు మెరుగు పర్చడంతోపాటు ఉపాధి కల్పనకు ఈ రుణం వినియోగిస్తారని ప్రపంచ బ్యాంకు తెలిపింది. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని ఎకనమిక్ హబ్‌గా అభివృద్ధి చేయడానికి రుణం మంజూరు చేయాలని భారత ప్రభుత్వం కోరిందని ప్రపంచ బ్యాంకు తెలిపింది. అత్యంత అవసరమైన వారితోపాటు పౌరులందరి జీవన స్థితిగతులు మెరుగు పర్చి, ఉద్యోగాలు కల్పించేందుకు వీలుగా అమరావతిని మోడర్న్ సిటీగా రూపుదిద్దాలని భారత్ కోరిందని ప్రపంచ బ్యాంకు వెల్లడించింది. 29 ఏండ్లలో ఈ రుణం చెల్లించాల్సి ఉంటుంది. అదనంగా ఆరేండ్లు గ్రేస్ పీరియడ్ ఉంటుంది.

## వారం రోజుల వరకూ కేటీఆర్‌ను అరెస్టు చేయెద్దు

మొదటి పేజీ తరువాయి

వాయిదా వేస్తూ తీర్పు వెలువరించింది. కాగా, ఫార్ములా–ఈ కారు రేసు వ్యవహారంలో ఏబీసీ తనపై నమోదైన కేసును కొట్టివేయాలంటూ కేటీఆర్.. హైకోర్టులో నేడు లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన ధర్మాసనం ఇరువర్గాల వాదనలు వినింది. కేటీఆర్ తరపున సుప్రీంకోర్టు న్యాయవాది సుందరం, తెలంగాణ ప్రభుత్వం తరపున ఏజీ సుదర్శన్ రెడ్డి వాదనలు వినిపించారు. ఈ వ్యవహారంలో కేటీఆర్ ఎక్కడా లబ్ధి పొందలేదని న్యాయస్థానానికి సుందరం తెలిపారు. రాజకీయ కుట్రలో భాగంగానే ఏసీబీ కేసు నమోదు చేసిందని, ఏసీబీ నమోదు చేసిన సెక్షన్లు కేటీఆర్‌కు వర్తించవని ఆయన కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు సంబంధించి అసలు ఆధారాలే లేవని చెప్పారు. కేటీఆర్ లబ్ధి చేకూరినట్లు ఎక్కడా నిరూపితం కాలేదని చెప్పారు. ఇరువర్గాల వాదనలు విన్న ధర్మాసనం కేటీఆర్‌ను వారం



రోజుల వరకూ అరెస్టు చేయవద్దని ఆదేశాలు జారీ చేసింది.

## అత్యాధునిక బాలిస్టిక్ క్షిపణి టెక్నాలజీ అభివృద్ధి చేస్తున్న పాకిస్థాన్

మొదటి పేజీ తరువాయి

పాక్ అభివృద్ధి చేస్తున్నట్లు తెలుస్తోంది. ఆ టెక్నాలజీతో తమకు కూడా ప్రమాదకరంగా మారనున్నట్లు అమెరికా చెప్పింది. పాకిస్థాన్‌కు చెందిన నాలుగు కంపెనీలపై ఇటీవల అమెరికా ఆంక్షలు విధించింది. దాంట్లో ఆ సర్కారు చెందిన నేషనల్ డెవలప్మెంట్ కాంప్లెక్స్ కూడా ఉన్నది. అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జాన్ ఫినర్.. పాకిస్థాన్ ప్రోగ్రామ్‌పై ఆందోళన వ్యక్తం చేశారు. పాక్ చేపడుతున్న లాంగ్ రేంజ్ మిస్సైల్ ప్రోగ్రామ్‌పై వత్తిడి తెస్తున్నామని, ఆ సమస్యను తీర్చేందుకు దౌత్య విధానాన్ని కూడా అవలంభిస్తున్నట్లు ఫినర్ తెలిపారు. పాక్‌లోని ఎన్డీసీతో పాటు అక్తర్ అండ్ సన్స్ ప్రైవేట్ లిమిటెడ్, అఫిలియేట్స్ ఇంటర్నేషనల్, రాక్‌సైడ్ ఎంటర్‌ప్రైజ్ సంస్థలపై కూడా ఆంక్షలు విధించారు. ఈ సంస్థలు పాక్ బాలిస్టిక్ ప్రోగ్రామ్‌కు సహకరిస్తున్నట్లు తేలిందని అమెరికా చెప్పింది.

## తండ్రీకొడుకులను శిక్షించాలి

మొదటి పేజీ తరువాయి

రైతుల సమాచారాన్నంతా విదేశీయులకు అమ్ముకున్నారని తెలిపారు. ఒడిసా ప్రభుత్వంలో క్రిమినల్ కేసులు నమోదై, జైలు జీవితం గడిపిన ఆర్థిక నేరగాళ్లకు ధరణి బాధ్యతలు అప్పగించారని పేర్కొన్నారు. దీంతో ఎవరి భూమినైనా ఎవరి పేరుపైనైనా బదలాయించే అధికారం వారికి లభించిందని అన్నారు. ఇందులో కేటీఆర్ మిత్రుడు గాదె శ్రీధర్‌రాజుదే కీలకపాత్ర అని చెప్పారు. తండ్రీకొడుకులు నేరగాళ్లని, వారు చేసిన నేరాలకు శిక్షించాలంటే.. దేశంలో ఉన్న చట్టాలన్నీ అధ్యయనం చేయాలని అన్నారు. శుక్రవారం శాసనసభలో భూ భారతి బిల్లును ప్రవేశపెట్టిన తర్వాత ధరణి గురించి ముఖ్యమంత్రి సుదీర్ఘంగా మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్‌ల పాత్ర గురించి వివరించారు. "తన మేధస్సునంతా రంగరించి ఎంతో శ్రమించి ధరణిని ప్రవేశపెట్టానని 80 వేల పుస్తకాలు చదివిన మేధావి, మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు అనేవారు. ఆయన మాటలు, ఆత్మవిశ్వాసం చూసి ఎంపీగా ఉన్నప్పుడు నాక్కూడా నిజమేనేమో అనిపించింది.

భూ సమస్యలను పరిష్కరించేందుకు కొత్త విధానం ఉపకరిస్తుందేమో అనిపించింది. అధికారంలోకి వచ్చాక ధరణిని అధ్యయనం చేస్తుంటే అసలు లోగుట్టంతా బయటపడింది" అని రేవంత్ అన్నారు. ధరణి పోర్టల్ కేసీఆర్ సొంతంగా కనిపెట్టింది కాదని, 2010లోనే ఒడిసాలో ఈ–ధరణి పేరుతో 'ఐఎల్ అండ్ ఎఫ్ఎస్' కంపెనీకి అప్పగించారని సీఎం రేవంత్ తెలిపారు. అనుభవం, నైపుణ్యం లేని సంస్థకు ఒడిసా ప్రభుత్వం ఈ–ధరణి పోర్టల్‌ను ఇవ్వడాన్ని 2014లో కాగ్ తప్పుబట్టిందని పేర్కొన్నారు. అక్కడ దీనిని ప్రవేశపెట్టిన తర్వాత భూ సమస్యలు మరింతగా పెరిగాయని కాగ్ చెప్పినట్లు వెల్లడించారు. "2018లో ఐఎల్ అండ్ ఎఫ్ఎసతోపాటు కేటీఆర్ మిత్రుడు గాదె శ్రీధర్‌కు చెందిన ఈ–సెంట్రిక్, విసెన్ ఇన్ఫోటెక్ సంయుక్తంగా ధరణి కాంట్రాక్టు సాధించుకున్నాయి. భూ రిజిస్ట్రేషన్లకు సంబంధించి అన్ని రకాల బాధ్యతలు ఆ కంపెనీకి అప్పగించారు. ఐఎల్ అండ్ ఎఫ్ఎస్ కంపెనీపై గతంలోనే క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. కంపెనీ యజమానులు రమేశ్,



హరి, రాంచంద్ రూ.వేల కోట్ల కుంభకోణంలో జైలుకు వెళ్లివచ్చారు. అలాంటి నేర నేపథ్యం ఉన్న కంపెనీలను టెండర్లలోనే అనుమతించకూడదు. అయినా కేసీఆర్ వారికే కట్టబెట్టారు. ధరణి కాంట్రాక్టును దక్కించుకున్నాక ఐఎల్ అండ్ ఎఫ్ఎస్ కంపెనీ టెరాసిస్ టెక్నాలజీసగా పేరు మార్చుకుంది. ఇందులో 99 శాతం షేర్లు ఫిలిప్పైన్స్ దేశానికి చెందిన ఫాల్కన్ ఎస్‌జీ అనే సంస్థ 2021లో రెండు దఫాలుగా కొనుగోలు చేసింది. మిగిలిన ఒక్క శాతం వాటా మాత్రం కేటీఆర్ మిత్రుడు గాదె శ్రీధర్‌రాజు కొనుగోలు చేశారు. ఆ ఒక్క శాతం షేర్‌తో శ్రీధర్‌రాజు టెరాసిసకు సీఈవోగా అవతారం ఎత్తారు" అని సీఎం వివరించారు.

## కేటీఆర్‌కు నిజాయితీ లేదు


మొదటి పేజీ తరువాయి

స్పీకర్‌ను అవమానించారని మంత్రి సీతక్క అన్నారు. బీఏసీలో ఈ ఫార్ములా మీద చర్చ కోసం బీఆర్ఎస్ ఎందుకు అడగలేదని అన్నారు. ముసుగు వేసుకుని బీఆర్ఎస్ రాజకీయం చేస్తుందని విమర్శించారు. జైలుకు వెళ్లి యోగా చేస్తానన్న కేటీఆర్ ఎందుకు బయపడుతున్నారని ప్రశ్నించారు. కేటీఆర్‌కు నిజాయితీ లేదని.. అందుకే అల్లర్లకు ప్లాన్ చేస్తున్నారని మంత్రి సీతక్క విమర్శలు చేశారు.

## పేద యువతి వివాహానికి పది వేల విలువగల టేకు మంచాలు అందజేత

తొలి అడుగు, ఇల్లంతకుంట, డిసెంబర్ 20 : ఇల్లంతకుంట మండలం ఓగులాపూరం గ్రామంలో పేద కుటుంబం అలువాల రాజేశం - మల్లీశ్వరి కుతూరు అలేఖ్య - ఆంజనేయులు వివాహనికి (10000) పది వేల విలువగల టేకు మంచాలను బి.టి.ఆర్ పౌండేషన్ ద్వారా సహాయం అందజేసిన బెంద్రం తిరుపతిరెడ్డి. ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాట్లాడుతూ.. ఇల్లంతకుంట మండలంలోని పేద కుటుంబాల కుమార్తెల వివాహలకు ఎల్లప్పుడూ సహాయా సహకారాలు అందిస్తూనే ఉంటామన్నారు. అన్ని గ్రామాలలోనీ యువకులు ,సేవా ప్రతినిధులు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమం లో బొల్లారం ప్రసన్న కుమార్, అరె కొమురయ్య , వికృతి లక్ష్మారెడ్డి, పెంటల వేణు, నల్లగొండ సురేష్, ఏనుగాంటి రాజేశం, నాలకొండ బాలయ్య, ఆలువాల ముత్తయ్య, గుండేటి ప్రవీణ్, ఆలువాల శేఖర్, బోల్గం చంద్రయ్య, ఆలువల అభిరామ్, బాబు , వెంకటేష్, తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.



## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత



తొలి అడుగు, యాదాద్రి భువనగిరి, జిల్లా వలిగొండ, డిసెంబర్ : 20 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ గ్రామపంచాయతీ పరిధిలోని బీసీ కాలనీకి చెందిన గొలుసుల కొమురయ్య, మల్లెపల్లి గ్రామానికి చెందిన గోళ్ల నరసయ్య ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందడం జరిగింది. మృతుని కుటుంబాలకు శుక్రవారం రోజు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రముఖ వ్యాపారవేత్త భాస్కర్ మెడికల్ షాప్ యాజమాని కొండూరు భాస్కర్ గౌడ్ మరణించిన వారి కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి 5000/- రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాసుల వెంకన్న, పల్లెర్ల సుధాకర్, బండి నరసింహా, తెలంగాణ కూరగాయల మార్కెట్ గొలుసుల నరసింహ, గొలుసుల దుర్గయ్య, సుధాకర్, నాగరాజు, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం : ఏ ఐ వై ఎఫ్

తొలి అడుగు, యాదాద్రి భువనగిరి, జిల్లా వలిగొండ, డిసెంబర్ : 20 ఎలాంటి పిలుపులు లేకున్నా కూడా తెల్లవారు జామున ఏఐవైఎఫ్ నేతలను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వలిగొండ మండల కేంద్రంలోని ఏఐవైఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి సుద్దాల సాయికుమార్ మాట్లాడుతూ... ప్రభుత్వంతో స్నేహపూర్వకంగా ఉన్నా కూడా వామపక్ష ప్రజా సంఘాల నాయకులను అరెస్టు చేయడం ఏమిటని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాల మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం అదే మాదిరిగా అక్రమ అరెస్టు చేయటం ఏమిటని ప్రశ్నించారు. ప్రశ్నించే గొంతులను అణిచివేసే ధోరణిలను అవలంబించడం మానుకోవాలని ప్రజా పాలనపై దృష్టి సారించి ప్రజా సమస్యలు తీర్చాలని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ విద్యా సంస్థలు, ఆదర్శ పాఠశాలలలో అనేక మౌలిక వసతులు లేక విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. విద్యార్థులపై ప్రిన్సిపాల్ మానసిక ఒత్తిడులకు గురి చేస్తున్నారని అన్నారు. వెంటనే విద్యాశాఖ అధికారులు అన్ని విద్యా సంస్థలను పర్యవేక్షించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.




## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



తొలి అడుగు, యాదాద్రి భువనగిరి, జిల్లా వలిగొండ, డిసెంబర్ : 20 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద శుక్రవారం రోజు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ కుమార్ రెడ్డి, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిల వలిగొండ ప్రాంతానికి చెందిన బునాది గాని కాలువకు పనుల నిమిత్తం 266.65 కోట్ల రూపాయలు మంజూరు చేయించినందుకు ముఖ్యమంత్రి మంత్రి, రాష్ట్రమంత్రి, ఎమ్మెల్యేల చిత్రపటాలకు మండల పార్టీ ఆధ్వర్యంలో పాలభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా నాయక్, పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య, రైతు సమన్వయ కమిటీ చైర్మన్ మామిడి నరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాచమల్ల తిరుపతయ్య, మత్స్యగిరి లక్ష్మి నరసింహ స్వామి ఆలయ ధర్మకర్త ఈతాప రాములు, రేఖల ప్రభాకర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మైసో ళ్ళ ప్రవీణ్ కుమార్, మాజీ ఎంపీటీసీ పలుసం సతీష్, బద్దం సంజీవరెడ్డి, కాసుల వెంకన్న, చెరుకు శివయ్య గౌడ్, తుమ్మల శ్రీనివాస్, చిలుగూరి సత్తిరెడ్డి, కొండూరు భాస్కర్ గౌడ్, ఐటిపాముల రవీంద్ర, పాలకూర వెంకటేశం, కుందారపు కొమురయ్య, సోలిపురం సంజీవరెడ్డి, పబ్బు లక్ష్మయ్య, ఎస్.కె రసూల్, కొత్త వెంకటేశం, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామీణ వృత్తి, జానపద కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

తొలి అడుగు, యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ, డిసెంబర్ : 20 గ్రామీణ వృత్తి జానపద కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు అవ్వారు గోవర్ధన్ అన్నారు. ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ సమావేశం వలిగొండ మండల కేంద్రంలోని ప్రజా సంఘాల కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు గంటెపాక శివ అధ్యక్షతన జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ... తెలంగాణ ఉద్యమంలో కాళ్లకి గజ్జె కట్టి తమ ఆట పాటలతో ఊరూరు తిరిగి ప్రజలను చైతన్య పరిచి, రాష్ట్రం ఏర్పాటు లో కీలకంగా పనిచేయడం జరిగిందని నేటి ప్రభుత్వం కళాకారులకు గుర్తింపు కార్డులు ఇచ్చి, 50 సంవత్సరాలు నిండిన ప్రతీ కళాకారునికి పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. అర్హులైన ప్రతీ కళాకారునికి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ప్రజా నాట్యమండలి రాష్ట్ర కమిటీ సభ్యులు దేశపాక రవి, జిల్లా ఉపాధ్యక్షులు సిరిపంగి శ్రీరాములు, గుండు నర్సింహా, మేడి ముకుంద, జిల్లా కమిటీ సభ్యులు క్రిష్ణ, సురేష్, హనుమంతు, లక్ష్మన్, నర్సింహా, నరేష్, మధు, గణేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.




## ఉప్పల వెంకటేష్ సహకారంతో మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం:

తొలిఅడుగు, కల్వకుర్తి డిసెంబర్ 20 : కల్వకుర్తి మండలం లోని తర్నికల్ తండా చెందిన రాత్లావత్ సేవియా నాయక్ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. మృతుడి గురించి తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ సహకారంతో సేవియా నాయక్ కుటుంబానికి మూడు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఉప్పల వెంకటేష్ మృతుడు కుటుంబానికి అన్ని రకాలుగా అండగా ఉంటామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకటేష్ సైన్యం, బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్, తర్నికల్ తండా మాజీ సర్పంచ్ సోమ్లా నాయక్, బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు గుండ్యా నాయక్, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు రుక్కుద్దీన్, కృష్ణ, శ్రీను నాయక్, భాస్కర్ నాయక్ , రాంలల్ నాయక్ ,వెంకటేష్ నాయక్ ,నరేష్ నాయక్ ,బాబులల్ నాయక్,సిద్దు నాయక్ ,సోమ్ల నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ గ్రామాల అభివృద్ధి దేశానికి ఆదర్శం

- కడ్తాల్ పంచాయతీకి బీహార్ సర్పంచుల అభినందన



తొలిఅడుగు, కల్వకుర్తి, డిసెంబర్ 20 : తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పల్లె ప్రగతితో గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందాయని, ఆరోగ్యకరంగా మారాయని బీహార్ గ్రామపంచాయతీ ప్రజాప్రతినిధులు(సర్పంచులు) అన్నారు. రాజేంద్రనగర్ జాతీయ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి సంస్థలో రెండు రోజుల శిక్షణా కార్యక్రమాలలో భాగంగా ఈ రోజు కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి బీహార్ సర్పంచులతో ఎన్ఐఆర్ డిపిఆర్ రాజేంద్రనగర్ లో సమావేశమై గత పాలకవర్గంలో పల్లె ప్రగతి ద్వారా చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల గురించి వివరించారు. గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణ, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్వహణ, తడి చెత్త, పొడి చెత్త వేరు విధానం, ఇంకుడు గుంతల నిర్వహణ, పల్లెప్రకృతి వనం, రైతు వేదిక, వైకుంఠధామం నిర్మాణాలు, గ్రామపంచాయతీల సొంత ఆదాయ వనరుల పెంపు మొదలగు అంశాలను వివరించారు. గ్రామాలను ఆరోగ్యకరంగా తీర్చిదిద్దడంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలనే ఉద్దేశంతో అందరితో కలిసి సమిష్టి నిర్ణయాలు తీసుకున్నందునే అభివృద్ధిలో ముందున్నామని తెలియజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రొఫెసర్ అరుణ్ రాజ్, బీహార్ గ్రామపంచాయతీల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచిత వైద్య శిబిరం

- తెలంగాణ మిషన్ భగీరథ మాజీ చైర్మన్ ఉప్పల వెంకటేష్

తొలిఅడుగు, కల్వకుర్తి, డిసెంబర్ 20 : కడ్తాల్ మండలం ఎక్వాయిపల్లి గ్రామంలో నాలుగో రోజు సందర్భంగా మహాత్మా గాంధీజి విగ్రహానికి పూలమాలవేసి వైద్య శిబిరాన్ని తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ చైర్మన్ ఉప్పల వెంకటేష్ చిన్న కుమారుడు అనిల్ కోడలు భావన, డీసీసీబీ జిల్లా డైరెక్టర్ పిఏసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరత్ నాయక్, సీనియర్ నాయకులు జోగు వీరన్న గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు. ఎక్వాయిపల్లి గ్రామంలో ఉప్పల చారిట్రబుల్ ట్రస్ట్ సహకారంతో జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ ట్రస్ట్, గంప లక్ష్మయ్య గుప్త చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం డాక్టర్ ఉప్పల అఖిల్, డాక్టర్ ఉప్పల అనిల్, డాక్టర్ భావన గారు ప్రారంభించి స్వయంగా 333 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందుల పంపిణీ చేశారు. సీనియర్ నాయకుడు జోగు వీరయ్య మాట్లాడుతూ ... వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లే వారికి ఈ వైద్య శిభిరం సువర్ణావకాశం అలాగే ప్రైవేట్ దవాఖానాలో వేలకు వేల రూపాయలు చెల్లించాలి కానీ ఉచితంగా నాణ్యత మైన మందులు ఇవ్వడం గొప్ప అని కొనియాడారు. అదేవిధంగా గ్రామస్తులు ఉప్పల వెంకటేష్, దశరథ్ నాయక్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముత్యాలు, సత్తయ్య, బిక్షపతి, చంద్రయ్య, సాయిలు, వెంకటరెడ్డి, జంగయ్య, నర్సింహ, వెంకటయ్య, సత్యనరి, శేకర్, జగదీష్, శేకర్, శివ, కృష్ణయ్య, అంజయ్య, వంశీ, శంకర్, శ్రీశైలం, సత్యనరి, గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## టాస్క్ సి.ఓ.ఓ.గా నియమితులైన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి ఘన సన్మానం



తొలిఅడుగు, కల్వకుర్తి, డిసెంబర్ 20 : రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామ కాంగ్రెస్ నాయకులు టాస్క్ సి.ఓ.ఓ.గా నియమితులైన శుభ సందర్భంగా సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి ని హైదరాబాదులోని టాస్క్ కార్యాలయంలో కలిసి సన్మానం చేశారు. ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సి వెంకట్ రెడ్డి , వేదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ధర్మకర్త జి శ్రీనివాస్ మూర్తి , మాజీ ఎంపిటిసి ఎం అంబాజీ, మాజీ సింగల్ విండో చైర్మన్ ఏ.అంజయ్య గౌడ్, మాజీ ఉప సర్పంచ్ అజీజ్ నాయకులు పి అశోక్ బాబు వి రాజు తదితరులు పాల్గొనడం జరిగింది. తధానంతరం వెల్జాల్ గ్రామంలోని శ్రీ.శ్రీ.శ్రీ.వేదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ అభివృద్ధి కోసం మీ ఐక్యత పౌండేషన్ ద్వారా సహాయ సహకారాలు అందించవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ ... త్వరలోనే వేదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని దర్శించుకొని నా వంతు సహాయ సహకారం అందిస్తాను అని చెప్పారు.

## ఐదు రోజుల్లో ఇన్వెస్టర్ల సంపద రూ.18.43 లక్షల కోట్లు ఆవిరి..!



తొలిఅడుగు డెస్క్ : అంతర్జాతీయంగా బలహీనతలు, విదేశీ పెట్టుబడుల ఉపసంహరణతో దేశీయ స్టాక్ మార్కెట్లలో గత ఐదు సెషన్లలో ఇన్వెస్టర్లు రూ.18.43 లక్షల కోట్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ నష్టపోయారు. గత ఐదు రోజుల్లో బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ 4091.53 పాయింట్లు (4.98 శాతం0 నష్టపోయింది. ఫలితంగా బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.18,43,121.27 కోట్లు కోల్పోయి రూ.4,40,99,217.32 కోట్లకు చేరింది. శుక్రవారం బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ 1,176.46 పాయింట్లు నష్టపోయి 78,041.59 పాయింట్ల వద్ద ముగిసింది. బీఎస్ఈ సెన్సెక్స్-30 ఇండెక్సులో టెక్ మహీంద్రా, మహీంద్రా అండ్ మహీంద్రా, ఇండస్ఇండ్ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, టాటా మోటార్స్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ), టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), లార్సెన్ అండ్ టర్బో, ఆల్ట్రాటెక్ సిమెంట్, రిలయన్స్ భారీగా నష్టపోయాయి. నెస్లే ఇండియా, టైటాన్ స్టాక్స్ లాభ పడ్డాయి. అంచనాలకు భిన్నంగా యూఎస్ ఫెడ్ రిజర్వ్.. రెండు సార్లు మాత్రమే వడ్డీరేట్ల తగ్గింపు ఉంటుందని ప్రకటించడంతో ఇన్వెస్టర్లలో సెంటిమెంట్ బలహీన పడింది.

## వజ్రోత్సవాలకు బయలుదేరిన రైతులు, కాంగ్రెస్ నాయకులు



తొలిఅడుగు, కల్వకుర్తి, డిసెంబర్ 20 : రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం లోని రైతులు, నాయకులు, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో జరుగుతున్న వజ్రోత్సవ వేడుకలు కిసాన్ మేళాలో పాల్గొనడానికి తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకురి ప్రభాకర్ రెడ్డి నాయకత్వంలో బయలుదేరారు. వివిధ గ్రామాల రైతులు నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు రైతులు డిసిసి ఉపాధ్యక్షులు ఏ భగవాన్ రెడ్డి మాజీ సర్పంచ్ లు పయ్యావుల రమేష్ యాదవ్, మాజీ ఎంపిటిసి రాములు, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు టి విష్ణు గౌడ్, రేణు రెడ్డి, నాగేష్, డి శ్రీనివాసులు, ఎస్ రాము, ఎం కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## 178 వ భూత్ కమిటీ ఎన్నికలు



తొలిఅడుగు, అమనగల్, డిసెంబర్ 20 : అమనగల్ మున్సిపాలిటీలో 178 వ భూత్ కమిటీ నిర్వహించడం జరిగింది. బూత్ కమిటీ అధ్యక్షునిగా ఎన్నికైన బైకని అశోక్ యాదవ్ కి మరియు బూత్ సెక్రెటరీ గా ఎన్నికైన సముద్రాల వెంకటేష్ కి మరియు మీడియా కన్వీనర్ బంటీ కి మరియు బూత్ లెవెల్ ఏజెంట్ (బ్లాక్ -2)గా ఎన్నికైన వినయ్ కి కమిటీ ఏర్పాటుకి పాల్గొన్న రాంపల్(చైర్మన్),దుర్గయ్య(వైస్ చైర్మన్),కౌన్సిలర్ బైకని యాదమ్మ శ్రీశైలం , శ్రీకాంత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ పార్టీ కేసులకు భయపడదు.

**– మానకొండూర్ మాజీ శాసనసభ్యులు రసమయి బాలకిషన్.**

తొలి అడుగు, ఇల్లంతకుంట, డిసెంబర్ 20 : ఇల్లంతకుంట మండల కేంద్రంలోని బీఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో మండల బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పల్లె నర్సింహరెడ్డి అధ్యక్షతన మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణలో గత ప్రభుత్వం ఫార్ములా ఈ– కార్ రేస్ నిర్వహించింది అని ఈ విషయంలో అప్పటి మంత్రిగా ఉన్న కేటీఆర్ ఫారిన్ ఎక్స్చేంజ్ నిబంధనలు ఉల్లంఘించారని, నగదు చెల్లింపుల విషయంలో ఆర్బీఐ అనుమతులు లేకుండా ఏకపక్షంగా జరిపినట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం విమర్శించిందని, ఈ అభియోగాలపైనే ఫార్ములా ఈ–కారు రేస్ వ్యవహారంపై ఏసీబీ 4 సెక్షన్ల కింద కేసు నమోదు చేసిందని ఇందులో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్‌ను ఏ1గా చేర్పించి తమ పార్టీ నేతపై కేసులు మోపడంపై సిగ్గు చేటు అన్నారు. రాజకీయంగా బీఆర్ఎస్‌ను ఎదుర్కోలేని కాంగ్రెస్ కేసీఆర్‌ను లక్ష్యంగా చేసుకొని అక్రమ కేసులు పెడుతోందని అన్నారు. ఇలాంటి చిల్లర వ్యూహాలు మమ్మల్ని భయపెట్టవని గ్రహించాలంటూ రేవంత్ రెడ్డికి సూచించారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ఉద్యమ పోరాటం నుంచి పుట్టిందని అన్నారు..కాంగ్రెస్ ప్రభుత్వం బీ.ఆర్.ఎస్.పార్టీ నాయకుల పై బనాయిస్తున్న అక్రమ కేసుల డ్రామాను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు...బి

ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం అయ్యింది ఈ ఏడాది లో చేసింది ఏమి లేదు, చేసిన వాగ్దానాలు నెరవేర్చలేదని అన్నారు .ఒక 420 చేతిలో ప్రభుత్వం ఉంది కాబట్టి ప్రతి వ్యక్తిని అదే పద్ధతిలో చూడడం అలవాటు అయిందని అన్నారు.ఇచ్చిన హామీలు ప్రజలు అడుగుతున్నా తరుణంలో ప్రజల నుండి తీవ్ర నిరసన వ్యక్తం అవుతున్న ఈ సందర్భంలో అక్కసుతోని మాజీ మంత్రి బి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి.ఆర్ మీద ఒక కుట్రపూరిత కేసు కు రిఫర్ చేసిన రేవంత్ బిరెడ్డి. .అయన తీరును తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు.నిన్నటి రోజున కే

టి. ఆర్ స్వయంగా అసెంబ్లీ ఫార్ములా –ఈ రేస్ మీద చర్చ పెట్టమంటే పారిపోయారని అన్నారు.తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న పార్టీ, తెలంగాణ సాధించిన పార్టీ బి. ఆర్.ఎస్.పార్టీ అని ప్రత్యక్ష%శీ%గా ఉద్యమం లో పదవికి రాజీనామా చేసి ప్రజల పక్షాన నిలబడి గెలిచి ఇప్పటికి 5సార్లు ఎం.ఎల్.ఏ.గా ప్రజల మద్దతుతో గెలిచినటువంటి వ్యక్తులం అని రాష్ట్ర బాగు కోసం, అభివృద్ధి కోసం, ఖ్యాతి పెంచాలనే ఉద్దేశ్యం తోనే ఆలోచిస్తాం తప్ప వేరే ఆలోచనలు ఉండవని ఫార్ములా –ఈ కారు రేస్ దుర్వినియోగంబి అవుతున్నాయని ఏసీబీ కి ఏదైతే కేసు రిఫర్ చేసినావో, మనం ఉన్నటువంటి అసెంబ్లీ సాక్షిగా చర్చ పెట్టు అని కోరారని అన్నారు. పెట్టిన కేసులో ఏం లేదు కాబట్టే చర్చ పెట్టలేదు. కానీ 55కోట్ల దుర్వినియోగం అని బయట ప్రచారం చేస్తున్నావని అన్నారు.ఎందుకు చర్చ పెట్టలేదు అని ప్రజలు అడగలేదని,అసెంబ్లీకి తాగుబోతులను, పాన్ పరాగ్ లను, గుండాలు, రౌడీల్లగా వ్యవహారిస్తున్నరు. అసెంబ్లీలో మాట్లాడే పద్ధతి సరిగా లేదు అన్నారు.రుణమాఫీ మీద చర్చ లేదు, 6గారంటీలా మీద చర్చ లేదు అని



119 మంది ఎమ్మెల్యేలు ఉన్న కూడా సభ నడపలేక పోతున్నారు.4కోట్ల ప్రజలను ఎలా పాలిస్తారు అని, పార్టీ ఎమ్మెల్యే అక్బరుద్దీన్ అన్నారు ., బీజేపీ వాళ్ళు కూడా అదే విమర్శలు చేస్తున్నారని అన్నారు.

బిఈ కార్యక్రమంలో జిల్లాపరిషత్ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు,సెస్ డైరక్టర్ మల్లుగారు రవీందర్ రెడ్డి, చైర్మన్ రొండ్ల తిరుపతి రెడ్డి, కే.వి.ఎన్ రెడ్డి , తడకపెల్లి భూమయ్య, భాస్కర్ గౌడ్, సలీం, రాములు,భాస్కర్,రాజయ్య, బాబు,రఘు,రాజారాం, మధు,నవీన్,ఇమ్రాన్, పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమిత్ షా.. రాజీనామా చేయాలి

**– దళితులంటే ఆయనకు చిన్నచూపు: టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి**



తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 20 : అంబేద్కర్ పైన కేంద్ర హెూంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని దళితులకు క్షమాపణ చెప్పాలని, పదవికి రాజీనామా చేయాలని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి డిమాండ్ చేశారు. శుక్రవారం నంగునూర్ లో విలేకర్ల తో మాట్లాడారు.దళితుల మీద కక్షతోనే అమిత్ షా ఇలాంటి వ్యా ఖ్యలు చేస్తున్నారని, దళితులంటే ఆయనకు చిన్న చూపు అని మండిపడ్డారు. అంబేద్కర్ పైన అమిత్ చేసిన అనుచిత వ్యాఖ్యలు సభ్య సమాజం పైన చేసినట్టే నన్నారు అమిత్ ష మాటలను చూస్తుంటే ఆయనకు దళిత కులాల మీద వివక్ష కొట్టొచ్చి నట్లు కనిపిస్తున్నది. వివక్ష పోవాలనే అంబేద్కర్

పోరాటం చేసి ఆత్మగౌరవం కల్పించారని గుర్తు చేశారు. అలాంటి అంబేద్కర్ పై అమిత్ షా ఇష్టమున్నట్లు మాట్లాడడం ఏమిటి? వెంటనే పదవికి రాజీనామా చేయాలి" అని డిమాండ్ చేశారు. అభివృద్ధికి దూరంగా ఉన్న దళితు లను ఎలా అభివృద్ధిచేయాలి.. ఎలా ప్రోత్సహించాలి అనే ఆలోచన చేయకుండా, మనోభావాలు దెబ్బతీసే విధంగా అమిత్ షా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యా ఖ్యలను వెనక్కి తీసుకొని.. బేషరతుగా క్షమాపణ చెప్పాలన్నారు.హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ చెలికాని యాదగిరి, ఎ స్సీ సెల్ జిల్లా కన్వీనర్ ముస్త్యాల యాదగిరి,బీసీ సెల్ మండల అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గోనెపల్లి శివ గౌడ్, నంగునూర్ గ్రామ శాఖ అధ్యక్షులు అనరాజు నాగరాజు, మాజీ సర్పంచ్ చేర్యాల బాలయ్య, భాస్వరాజు రాములు,దేవులపల్లి చింటూ, ముక్కెర లింగం యాదవ్,పాల్గొన్నారు.

## 'సంకల్పం' అవగాహన కార్యక్రమంలో భాగంగా సైబర్ క్రైమ్, మాదకద్రవ్యాలకు చెక్






తొలి అడుగు పరవాడ డిసెంబర్ 20 : అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పరవాడ సబ్ డివిజన్, డిఎస్పీ కె.వి. సత్యనారాయణల ఆదేశాల మేరకు జిల్లాలో గల అన్ని స్కూల్ లకు మాదకద్రవ్యలు, సైబర్ క్రైమ్, లైసెన్స్ లేని డ్రైవింగ్ వంటి విషయంలపై అవగాహన కార్యక్రమంను సంకల్పం పేరుతో నిర్వహిస్తున్న విషయం విధేయమే, ఈ కార్యక్రమం లో భాగంగా పరవాడ సిఐ ఆర్.మల్లికార్జునరావు సంస్కృతి గ్లోబల్ స్కూల్ ను సందర్శించి స్కూల్ విద్యార్థుల తో ముచ్చటించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాలు ఎలా జరుగుతున్నాయి, లైసెన్స్ లేని వారు మోటర్ బైక్ లు నడిపితే ఎంతటి నేరమో, మాదకద్రవ్యలకు ఎలా బానిసలు అయిపోతున్నారు అనే విషయలు పై చిన్నారులకు విశధికరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్ సీతాలక్ష్మి, సీఈఓ కె. నిశాంత్, మరియు పరవాడ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ సి.ఎం వై.ఎస్ జగన్ జన్మదిన వేడుకలు విజయవంతం చెయ్యండి

**– మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు పిలుపు**

తొలి అడుగు పరవాడ డిసెంబర్ 20 : పరవాడ మండల స్థానిక వై.సి.పి పార్టీ కార్యలయం లో నేడు ఉదయం 8 :00 గంటలకు వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆంధ్ర రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి గౌరవనీయులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పెందుర్తి మాజీ శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్, మండల ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మి శ్రీనివాసరావు, మరియు జడ్పీటీసీ పి.ఎస్ రాజు హాజరయ్యే ఈ యొక్క కార్యక్రమానికి మండలంలో గల పార్టీ ముఖ్య నాయకులు వైస్ ఎంపీపీ లు, సర్పంచ్ లు, ఎంపీటీసీ లు మరియు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీ లు గ్రామ కమిటీల అధ్యక్షులు, గ్రామ ముఖ్య నాయకులు, మహిళా కమిటీ నాయకులు, కార్యకర్తలు, కూటమి భాదిత వాలంటీర్లు, పార్టీ అభిమానులు అందరూ పాల్గొని జరిగే కార్యక్రమాన్ని జయప్రదం చెయ్యాలని మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.



## హెూండా కార్లు ప్రియం

న్యూఢిల్లీ, తొలి అడుగు : వచ్చే నెల నుంచి వాహన ధరలను 2 శాతం వరకు పెంచబోతున్నట్లు హెూండా కార్స్ ఇండియా ప్రకటించింది. ఉత్పత్తి వ్యయం పెరగడంతోపాటు లాజిస్టిక్ ఖర్చులు అధికమవడంతో సంస్థపై పడుతున్న భారాన్ని తగ్గించుకోవడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ వైస్ ప్రెసిడెంట్ కునల్ బెహ్ల తెలిపారు. ప్రస్తుతం సంస్థ అమేజ్, సిటీ, ఎలివేట్ మాడళ్లను దేశీయంగా విక్రయిస్తున్నది.



# ఎం.ఎస్.ఎం.ఈ విక్రేతల అభివృద్ధికి ఎన్.టి.పి.సి సింహాద్రి మరో ముందడుగు





తొలి అడుగు పరవాడ డిసెంబర్ 20 : పరవాడ ఎన్.టి.పి.సి సింహాద్రి ఎం.ఎస్.ఎం.ఈ విక్రేతలు మరియు కాంట్రాక్ట్స్ అండ్ మెటీరియల్స్ డిపార్ట్‌మెంట్ 2024 స్పెషల్ వెండర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ 2024 ని శుక్రవారం నాడు శకుంతలం ఆడిటోరియంలో విజయవంతంగా నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎం.ఎస్.ఎం.ఈ డిఎఫ్ఓ అసిస్టెంట్ డైరెక్టర్ చంద్రమౌళి జంగం ప్రసంగిస్తూ ప్రభుత్వ విధానాలు మరియు సేకరణ ప్రక్రియలపై విలువైన అంతర్దృష్టితో సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమల (ఎం ఎస్ ఎం ఈ) సాధికారతే ఈ యొక్క కార్యక్రమం లక్ష్యం అని అన్నారు. ఈ చొరవ విశాఖపట్నం మరియు హైదరాబాద్ నుండి అనేక మంది ఎం ఎస్ ఎం ఈ విక్రేతలను ఒకచోట చేర్చి ఎస్సీ/ఎస్టి మరియు మహిళా పారిశ్రామికవేత్తలపై ప్రత్యేక దృష్టి సారించింది అని , కార్యక్రమంలో పాల్గొనే వారికి ప్రభుత్వ పబ్లిక్ ప్రొక్యూర్‌మెంట్ పాలసీ, ఎన్ టి పి సి యొక్క సేకరణ ప్రక్రియలు, అలాగే జెమ్ మరియు ట్రెడ్స్ వంటి ప్లాట్‌ఫారమ్‌ల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ఎన్‌టిపిసి సింహాద్రి ప్రభుత్వ రంగ అవకాశాలలో ఎంఎస్ఎంఇల భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తూ సమగ్రతను పెంపొందించడంలో నిబద్ధతను నొక్కి చెప్తూ క్లిష్టమైన జ్ఞానం మరియు వనరులతో విక్రేతలను సన్నద్ధం చేయడం ద్వారా, ఎన్టిపిసి స్థిరమైన వ్యాపార వృద్ధికి మద్దతునిస్తూ మరియు ప్రాంతం యొక్క ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతుంది అని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలోఎన్ ఎస్ ఎస్ హెచ్ ఓ హెడ్, నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లిమిటెడ్, సమీర్ శర్మ, సీజీఎం మరియు ప్రాజెక్ట్ హెడ్, ఎన్ టి పి సి సింహాద్రి, రష్మి రంజన్, పరిదా,సి.జి.ఎం , ఎన్ టి పి సి సీనియర్ ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

## న్యాయమైన పరిహారం ఇప్పించండి -ఎన్ హెచ్ 365 బిబి బాధితులు

తొలి అడుగు,జీలుగుమిల్లి : మండల కేంద్రం జీలుగుమిల్లి నుండి కొవ్వూరు వరకు నిర్మించనున్న జాతీయ రహదారి 365 బిబి విస్తరణలో తమ ఇళ్లు దుకాణాలు సర్వం కోల్పోతున్నామని, తాము కోల్పోతున్న ఇళ్లు, దుకాణాలకు ప్రభుత్వం న్యాయమైన పరిహారం అందించి తమ కుటుంబాలను ఆదుకోవాలని కోరుతూ స్థానిక శాసనసభ్యులు చిర్రి బాలరాజు, జనసేన నియోజకవర్గ అధికార ప్రతినిధి గడ్డమణుగు రవికుమార్ కు శుక్రవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజం స్థలానికి కేవలం రూ.600/- విలువ కట్టి మూడు రెట్లు ఇవ్వడం అన్యాయం అన్నారు. పక్కనే ఉన్న అశ్వారావుపేట, ఇటు తాడువాయిలో గజం రూ.2500/-, రూ.1800/-వరకు ఉందని అన్నారు. ఏజెన్సీ పేరుతో తమ స్థలాలకు తక్కువ రేటు ఇవ్వడం వల్ల తామంతా రోడ్డున పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ధర తో వేరే చోట స్థలం కొందామన్న స్థలం రాదని తెలిపారు. ఇళ్ల .నిర్మాణాల విషయంలో కూడా న్యాయమైన ధర నిర్ణయించి న్యాయం చేయాలన్నారు. ఈ సందర్భంగా బాధితులను ఉద్దేశించి గడ్డమణుగు రవికుమార్, ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ జాతీయ రహదారి బాధితుల సమస్యలను ఇప్పటికే జెసి దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిపారు. మరోసారి జిల్లా కలెక్టర్ దృష్టికి బాధితుల సమస్యను విన్నవిస్తామని తెలిపారు. అంతేకాకుండా ఎన్ హెచ్ బాధితులందరికీ న్యాయం చేస్తామని తెలిపారు. ఎవరూ అధర్య పడొద్దని అందరికీ అండగా ఉంటామని తెలిపారు. తామంతా అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. వినతిపత్రం అందించిన వారిలో కొండపల్లి ప్రసాద్, యాంద్ర రాజేంద్ర, కక్కిరాల చక్రి, కక్కిరాల రాము, సాదు చెన్నారావు, మతంశెట్టి కిషోర్, కొప్పుల జగన్, కోరుకొండ సూరిబాబు, సత్యవరపు శ్రీను తదితరులు ఉన్నారు.




## రూ.89 వేల దిగువకు వెండి.



తొలిఅడుగు డెస్క్ : వరుసగా మూడో రోజు బంగారం ధరలు దిగి వచ్చాయి. శుక్రవారం దేశ రాజధాని ఢిల్లీలో తులం బంగారం (24 క్యారట్లు) ధర రూ.170 తగ్గి రూ.78,130లకు చేరుకున్నది. గురువారం 99.9 శాతం స్వచ్ఛత గల బంగారం తులం రూ.78,300 పలికింది. మరోవైపు శుక్రవారం కిలో వెండి ధర రూ.1,800 పతనమై రూ.88,150లకు చేరుకుంది. గురువారం కిలో వెండి ధర రూ.90 వేలు పలికింది. ఇక మల్టీ కమోడిటీ ఎక్స్చేంజ్ (ఎంసీఎక్స్)లో ఫిబ్రవరి డెలివరీ బంగారం తులం ధర రూ.50 పెరిగి రూ.75,071 వద్ద నిలిచింది. వెండి ఫ్యూచర్స్ మార్చి డెలివరీ ధర రూ.86,540 పలికింది. అంతర్జాతీయ మార్కెట్ కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ బంగారం ధర 13.10 డాలర్లు వృద్ధి చెంది 2621.20 డాలర్లకు చేరుకుంది. ఇక ఔన్స్ వెండి ధర 0.41 శాతం పతనమై 29.29 డాలర్లు పలికింది. వడ్డీరేట్ల తగ్గింపు విషయమై యూఎస్ ఫెడ్ రిజర్వ్ నిర్ణయం వల్లే బంగారం ధరలు తగ్గుముఖం పట్టాయని బులియన్ మార్కెట్ నిపుణులు తెలుపుతున్నారు.

## బి.ఆర్ అంబేద్కర్ పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలు దుర్మార్గం..! - సిఐటియు

తొలి అడుగు పరవాడ డిసెంబర్ 20 : పార్లమెంటు సాక్షిగా కేంద్ర హెూం మంత్రి అమిత్ షా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను తక్కువ చేసి మాట్లాడడం దుర్మార్గమని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ తీవ్రంగా ఖండించారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో రాజ్యాంగ నిర్మాత పట్ల బిజెపి వైఖరి దుర్మార్గమైన వైఖరిని మండిపడ్డారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ సిద్ధం కావాలని గని శెట్టి పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగాన్ని ధ్వంసం చేయడానికి బిజెపి కంకణం కట్టుకుందని మండిపడ్డారు. అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని, తక్షణమే ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ ఆలోచన విధానాన్ని సమర్ధించేవారు బిజెపి విధానాలను వ్యతిరేకించాలని చంద్రబాబు, పవన్ కళ్యాణ్, అమిత్ షా పార్లమెంట్లో మాట్లాడిన తీరు పట్ల వారి వైఖరి వెల్లడించాలని గని శెట్టి డిమాండ్ చేశారు.



## నయా చేతక్ ఎలక్ట్రిక్ స్కూటర్.. ప్రత్యేకతలు ఇవే..

పూణె,తొలి అడుగు: ప్రముఖ ద్విచక్ర వాహన సంస్థ బజాజ్ ఆటో..చేతక్ బ్రాండ్‌లో మరో ఎలక్ట్రిక్ స్కూటర్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. 35 సిరీస్‌లో భాగంగా సంస్థ విడుదల చేసిన స్కూటర్లు మూడు రకాలు 3501, 3502, 3503గా లభించనున్నాయి. తొలి రెండు స్కూటర్ల ధర వరుసగా రూ.1.27 లక్షలు, రూ.1.20 లక్షలుగా నిర్ణయించిన సంస్థ, మూడో మాడల్ ధరను ప్రకటించలేదు. ఈ ధరలు బెంగళూరు షోరూంనకు సంబంధించినవి. వీటిలో 3501 రకం ఈ నెల చివరి నుంచి, మరో రకం 3502 మాడల్ వచ్చే నెల నుంచి డెలివరీ చేయనున్నట్లు బజాజ్ ఆటో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాకేశ్ శర్మ తెలిపారు. వచ్చే ఏడాది ఈ-స్కూటర్‌ను ఇతర దేశాలకు ఎగుమతి చేసేయోచనలో సంస్థ ఉన్నట్లు చెప్పారు. ఈ-స్కూటర్ విభాగంలో సంస్థకు 27.6 శాతం వాటా ఉన్నది.



తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# నా పాత్ర ప్రేక్షకులను మెప్పిస్తుంది



తొలిఅడుగు, సినిమా :ధర్మ, ఐశ్వర్యశర్మ జంటగా నటించిన చిత్రం 'డ్రింకర్ సాయి'. 'బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్స్' అనేది ఉపశీర్షిక. కిరణ్ తిరుమలశెట్టి దర్శకత్వంలో బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ నిర్మిస్తున్నారు. ఈ నెల 27న చిత్రం విడుదలవుతోంది. ఈ సందర్భంగా సినిమా విశేషాలను ఐశ్వర్యశర్మ మీడియాతో పంచుకున్నారు. 'నటనలో శిక్షణ తీసుకున్నాక కొన్ని వాణిజ్య ప్రకటనల్లో నటించాను. నటిగా 'డ్రింకర్ సాయి' నాకు తొలి చిత్రం. నేను చేసిన బాగీ పాత్రకు ప్రేక్షకులంతా కనెక్ట్ అవుతారు. ఇందులో వైద్య విద్యార్థినిగా కనిపిస్తాను. రెగ్యులర్ హీరోయిన్ రోల్స్‌కు భిన్నంగా నా పాత్ర ఉంటుంది. ట్రైలర్ చూసి కొంతమంది 'అర్జున్‌రెడ్డి' సినిమాతో పోలిక తెచ్చారు కానీ మా 'డ్రింకర్ సాయి' కథ పూర్తి భిన్నంగా ఉంటుంది. కథా బలమున్న చిత్రంతో హీరోయిన్‌గా తెలుగు ప్రేక్షకుల ముందుకొస్తున్నందుకు ఆనందంగా ఉంది. తెలుగు అమ్మాయిని కాకపోవడంతో సెట్‌లో సంభాషణలు పలికేందుకు కొంత ఇబ్బందిపడ్డాను. హీరో ధర ్మ, దర్శకుడు కిరణ్ నాకు సాయం చేశారు. నా నటన సహజంగా ఉండేలా చూసుకునేందుకు చాలా శ్రమించాను. 'డ్రింకర్ సాయి' చిత్రంతో ఒక మంచి ప్రేమకథను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నాం. అలాగే మంచి సందేశం కూడా ఈ సినిమాలో ఉంది' అని అన్నారు.

# చివరకు మిగిలేది అదే



తొలిఅడుగు, సినిమా :'లైగర్'తో తెలుగు ప్రేక్షకులకు చేరువైన బాలీవుడ్ బ్యూటీ అనన్య పాండే.. కొత్త సంవత్సరానికి బాధ్యతగా స్వాగతం పలుకుతూ తన సోషల్ మీడియా వేదికగా ఓ పోస్ట్ పెట్టింది. 'ఈ ఏడాది చాలా ప్రేమను పొందాను. తనను ప్రేమించే చాలామంది వ్యక్తుల్ని కలుసుకున్నాను. రాబోవు ఏడాది ఈ ప్రేమ ఇలాగే కొనసాగాలి. ముఖ్యంగా నాతోపాటు అందరికీ మంచి ఆరోగ్యం చేకూరాలి. ఎందుకంటే చివరకు మిగిలేది అదే..' అంటూ కాస్తంత నిర్వేదం, ఇంకాస్త వైరాగ్యాన్ని తన పోస్ట్‌లో పొందుపరచింది అనన్య పాండే. ఇదిలావుంటే.. ఆదిత్యరాయ్ కపూర్‌తో విడిపోయిన ఈ అందాలభామ ప్రస్తుతం వాకర్ బ్లాంకో అనే వ్యక్తితో రిలేషన్‌లో ఉన్నట్టు బాలీవుడ్ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. అనంత్ అంబానీ జంతు సంరక్షణ కేంద్రమైన 'వంతారా'లో వాకర్ బ్లాంకో కీలకమైన బాధ్యతను నిర్వహిస్తున్నారు. వారిద్దరి ఇన్‌స్టా పోస్టులు కూ డా ఈ పుకార్లకు బలాన్నిస్తున్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# ఓ స్త్రీ న్యాయపోరాటం.. జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ

తొలిఅడుగు, సినిమా : మలయాళ అగ్ర నటుడు సురేశ్‌గోపి, అనుపమ పరమేశ్వరన్ ముఖ్య పాత్రల్లో రూపొందిన చిత్రం 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ'(జె.ఎస్.కె). యదార్థ సంఘటనల ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్రానికి ప్రవీణ్ నారాయణన్ దర్శకుడు. జె.ఫణీంద్రకుమార్ నిర్మాత. ఉత్కంఠకు గురిచేసే కోర్ట్ డ్రామాగా ఈ సినిమా రూపొందిందని, జానకి అనే స్త్రీ తనకు జరిగిన అన్యాయాన్ని కోర్టు ద్వారా ఎలా ఎదుర్కొన్నది అనేదే ఈ సినిమా ప్రధాన ఇతివృత్తమని, కేసు వాదించే లాయర్‌గా సురేశ్‌గోపీ నటించారని, ఫిబ్రవరిలో సినిమాను విడుదల చేస్తామని మేకర్స్ తెలిపారు. బైజు సందోష్, మాధవ్ సురేశ్‌గోపి, దివ్య పిళ్లయి, అస్కర్ అలీ తదితరులు ఇతర పాత్రలు పోషించిన ఈ చిత్రానికి కెమెరా: రెనదివ్, సంగీతం: గిరీష్ నారాయణన్, జిబ్రాన్, నిర్మాణం: కాస్మోస్ ఎంటైర్టైన్మెంట్స్.



# సూపర్ నాచురల్ శంబాల

తొలిఅడుగు, సినిమా : ఆది సాయికుమార్ నటిస్తున్న సూపర్ నాచురల్ థ్రిల్లర్ 'శంబాల'. అర్చన అయ్యర్ కథానాయిక. యుగంధర్ ముని దర్శకుడు. రాజశేఖర్ అన్నభీమోజు, మహీధర్‌రెడ్డి నిర్మాతలు. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ హైదరాబాద్ రామోజీఫిల్మ్ సిటీలో మొదలైంది. ఇందులో ఆది సాయికుమార్ జియో సైంటిస్ట్‌గా కనిపించనున్నారు. ఇండియన్ స్క్రీన్‌పై ఇప్పటివరకూ టచ్ చేయని పాయింట్‌తో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నామని, హాలీవుడ్ స్థాయి నిర్మాణ విలువలతో హై టెక్నికల్ స్టాండర్డ్స్‌తో, గ్రాండ్ విజువల్స్‌తో 'శంబాల' చిత్రాన్ని రూపొందించనున్నామని, ఆది కెరీర్‌ని మలుపు తిప్పే సినిమా అవుతుందని నిర్మాతలు నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. శ్వాసిక, రవివర్మ, మీసాల లక్ష్మణ్, మధునందన్ ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి శ్రీరామ్ మద్దూరి సంగీతాన్ని అందిస్తున్నారు.




# ఓ కొత్త పాయింట్‌తో ఈ సినిమా



తొలిఅడుగు, సినిమా :వరుణ్‌తేజ్ తాజా సినిమాకు 'కొరియన్ కనకరాజు' అనే టైటిల్ ఖరారు చేసిన విషయం తెలిసిందే. యూవీ క్రియేషన్స్, ఫస్ట్‌ఫ్రేమ్ ఎంటైర్టైన్మెంట్స్ కలిసి నిర్మిస్తున్న ఈ చిత్రానికి మేర్లపాక గాంధీ దర్శకుడు. ఈ సినిమా కథ విషయంలో ఆసక్తికరమైన విషయాలు వెలుగు చూస్తున్నాయి. రాయలసీమ నేపథ్యంతో కూడిన హారర్ కథతో ఈ సినిమా తెరకెక్కనున్నదట. టైటిల్‌కి తగ్గట్టే ఈ సినిమాలో కొరియన్ బ్యాక్‌డ్రాప్ కూడా ఉంటుందని తెలిసింది. ఇప్పటివరకూ ఎవరూ టచ్ చేయని ఓ కొత్త పాయింట్‌తో ఈ సినిమా ఉంటుందని సమాచారం. ఇదిలావుంటే ఈ సినిమాలో కథానాయికగా రితికా నాయక్ సెలక్టయింది. 'అశోకవనంలో అర్జునకల్యాణం' ఈ అమ్మాయి తొలి సినిమా. ఆ తర్వాత 'హాయ్ నాన్న'లో కూడా కనిపించింది. ప్రస్తుతం 'మిరాయ్'లో నటిస్తున్నది. ఇటీవలే ఈ సినిమా కోసం రితికకు టెస్ట్ లుక్ కూడా నిర్వహించారట. జనవరి నుంచి ఈ సినిమా షూటింగ్ మొదలుకానుంది.

## డిఫెండింగ్ చాంపియన్ చిత్తు.. బాస్కెట్‌బాల్ టోర్నీలో తెలంగాణ సంచలనం



తొలిఅడుగు, హైదరాబాద్,, : సరూర్‌నగర్ స్టేడియం వేదికగా జరుగుతున్న 49వ జాతీయ సబ్‌జూనియర్ బాస్కెట్‌బాల్ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ బాలికల జట్టు సంచలనం సృష్టించింది. శుక్రవారం జరిగిన క్వార్టర్స్‌లో తెలంగాణ 74-73తో డిఫెండింగ్ చాంపియన్ చత్తీస్‌గఢ్‌ను చిత్తుచేస్తూ సెమీఫైనల్లోకి దూసుకెళ్లింది. ఆఖరి క్షణం వరకు హోరాహోరీగా మ్యాచ్‌లో తెలంగాణ ప్లేయర్లు అద్భుత ప్రదర్శన కనబరిచారు. రాష్ట్ర జట్టు తరఫున మైత్రి(23), ఆరాధ్య(22), చైత్ర(13) విజృంభించారు. అంతకుముందు జరిగిన ప్రిక్వార్టర్స్‌లో తెలంగాణ 64-63తో ఏపీపై గెలిచింది.

## ముకేష్‌కు స్వర్ణం.. సందేశ్‌కు రజతం



తొలిఅడుగు, హైదరాబాద్ : జాతీయ షూటింగ్ చాంపియన్‌షిపలో తెలుగు షూటర్లు నేలవల్లి ముకేష్, సందేశ్ రెడ్డి పతకాలు కొల్లగొట్టారు. శుక్రవారం న్యూఢిల్లీలో జరిగిన 25 మీటర్ల పిస్టల్ జూనియర్ విభాగంలో గుంటూరు షూటర్ ముకేష్ 588 పాయింట్లు స్కోరు చేసి స్వర్ణంతో మెరిశాడు. ఇదే వేదికగా జరిగిన పారా షూటింగ్‌లో 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో హైదరాబాద్ షూటర్ సందేశ్ రెడ్డి 336 పాయింట్లు స్కోరు చేసి రజతం దక్కించుకున్నాడు.

## ఆయుషి అదరహో




తొలిఅడుగు, సింగపూర్: టోర్నీలో అప్రతిహత విజయాలతో జోరు కొనసాగిస్తున్న భారత జట్టు అండర్-19 మహిళల టీ20 ఆసియా కప్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. టీనేజ్ లెఫ్టామ్ స్పిన్నర్ ఆయుషి శుక్లా (4/10) తిప్పేసిన వేళ చివరి సూపర్-4 మ్యాచ్‌లో భారత్ నాలుగు వికెట్లతో శ్రీలంకను చిత్తు చేసింది. శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో..తొలుత శ్రీలంక 20 ఓవర్లలో 98/9 స్కోరే చేసింది. కెప్టెన్ మనుది ననయకర (33), సముదు నిసంసల (21) మాత్రమే రాణించారు. మరో స్పిన్నర్ పరునిక సిసోడియా 2 వికెట్లు పడగొట్టింది. స్వల్ప ఛేదనను భారత్ 14.5 ఓవర్లలో 102/6 స్కోరుతో ముగించింది. త్రిష (32), కమలిని (28) సత్తా చాటారు. ఆయుషి 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచింది. ఆదివారం జరిగే టైటిల్ పోరులో బంగ్లాదేశ్‌తో మన అమ్మాయిలు అమీతుమీ తేల్చుకోనున్నారు.

స్పిన్‌కు విలవిల: టాస్ కోల్పోయి మొదట బ్యాటింగ్ చేసిన శ్రీలంక..ఆయుషి, పరునిక స్పిన్ బౌలింగ్‌కు ఉక్కిరిబిక్కిరి అయ్యింది. ఇద్దరు బ్యాటర్లే రెండంకెల స్కోరు చేశారు. శ్రీలంక ఓపెనర్లు సంజన (9), హన్సిక (2) కేవలం 12 బంతులే ఆడగలిగారు. ననయకర, నిసంసల ఐదో వికెట్‌కు చేసిన 22 పరుగులే లంక జట్టులో అత్యధిక భాగస్వామ్యం కావడం గమనార్హం. వీరిద్దరి చలువతో లంక మెరుగైన స్కోరుకు చేస్తుందనిపించింది. కానీ నిసంసల రనౌటవడంతో కథ మళ్లీ మొదటికి వచ్చింది. త్రిష మళ్లీ..: స్వల్ప ఛేదనలో భారత్‌కు శుభారంభం దక్కలేదు. ఓపెనర్ ఈశ్వరి (0) మూడో బంతికే రనౌటైంది. సనిక (4) కూడా విఫలమవడంతో భారత్ 5/2తో ఇక్కట్లలో పడింది. అయితే బంగ్లాతో గతమ్యాచ్‌లో హాఫ్ సెంచరీతో అదరగొట్టిన తెలుగు బ్యాటర్ త్రిష, మరో ఓపెనర్ కమలినితో కలిసి పరిస్థితి చక్కదిద్దింది. ఈ జోడీ రెండో వికెట్‌కు 63రన్స్ జోడించడంతో భారత్ సులువుగా లక్ష్యాన్ని చేరింది. మరో సూపర్-4 పోరులో బంగ్లాదేశ్ 9 వికెట్లతో నేపాల్‌ను ఓడించింది. వర్షం వల్ల మ్యాచ్‌ను 11ఓవర్లకు కుదించారు. తొలుత నేపాల్ 11 ఓవర్లలో 54/8 స్కోరు చేసింది. అనంతరం బంగ్లా9.5 ఓవర్లలో 58/1 స్కోరు చేసి గెలిచింది.

## మెల్‌బోర్న్‌లో నీతో ఉంటా..

తొలిఅడుగు, చెన్నై: క్రికెటర్లుగా అశ్విన్, కోహ్లీలది 14 ఏళ్ల అనుబంధం. అందుకేనేమో రెండురోజుల కిందట అశ్విన్ హఠాత్తుగా ఆటకు వీడ్కోలు చెప్పడంతో విరాట్ ఎంతో ఉద్వేగానికి లోనయ్యాడు. 'నీతో ఆడిన సంవత్సరాలు నేను ఎంతో ఆస్వాదించా' అని ఆ సందర్భంగా కోహ్లీ ఎక్స్‌లో పేర్కొన్నాడు. ఇక..రిటైర్మెంట్ నిర్ణయం ప్రకటించిన వెంటనే అశ్విన్ స్వస్థలం చెన్నై వచ్చేసిన సంగతి తెలిసిందే. తాజాగా..శుక్రవారం విరాట్ స్పందనకు అశ్విన్ బదులిస్తూ 'మెల్‌బోర్న్‌లో నీతో ఉంటా' అని ఎక్స్‌లో పోస్ట్ చేశాడు. అయితే ఈనెల 26 నుంచి జరిగే బాక్సింగ్ డే టెస్ట్‌కు వ్యాఖ్యాతగా అశ్విన్ అక్కడకు వెళ్లనున్నాడా..అనే అభిప్రాయాన్ని కొందరు వ్యక్తంజేశారు. మరికొందరేమో.. 2022 టీ20 వరల్డ్ కప్‌లో మెల్‌బోర్న్‌లో పాకిస్థాన్‌పై భారత జట్టు సాధించిన అద్భుత విజయాన్ని తాజా పోస్ట్‌లో అశ్విన్ గుర్తు చేశాడంటున్నారు. ఆ మ్యాచ్‌లో 160 పరుగుల లక్ష్య ఛేదనలో భారత్ చివరి బంతికి 2 పరుగులు చేయాల్సిన దశలో అశ్విన్ క్రీజ్‌లోకి వచ్చాడు. ఆ బంతిని పాక్ స్పిన్నర్ నవాజ్ వైడ్‌గా వేశాడు. తదుపరి బంతిని తెలివిగా ఫీల్డర్ మధ్యలోకి కొట్టిన అశ్విన్ మరో పరుగు తీయడంతో భారత్ గెలుపు ఖాయమైంది. ఆ మ్యాచ్‌లో కోహ్లీ (82 నాటౌట్) అర్ధసెంచరీతో సత్తా చాటాడు.



## వీసా కోసం అర్జున్ అభ్యర్థన



తొలిఅడుగు, న్యూఢిల్లీ: న్యూయార్క్ వేదికగా జరిగే వరల్డ్ ర్యాపిడ్, బ్లిజ్ చాంపియన్‌షిప్‌లో పోటీపడేందుకు తనకు వీసా మంజూరు చేయాలని యూఎస్ ఎంబసీని భారత యువ జీఎం ఇరిగేసి అర్జున్ కోరాడు. వారం రోజుల వ్యవధిలో మొదలయ్యే మెగాటోర్నీ కోసం వీసా ఇవ్వాల్సిందిగా ఎక్స్‌లో అభ్యర్థించాడు. దీనికి తోడు వీసా జారీ విషయంలో తనకు మద్దతుగా నిలువాల్సిందిగా కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్, క్రీడా మంత్రి మన్సుక్ మాండవీయా, ఆల్‌ఇండియా చెస్ ఫెడరేషన్(ఏఐసీఎఫ్)ను అర్జున్ కోరాడు. ఆరు రోజుల పాటు జరిగే టోర్నీలో మాజీ ప్రపంచ చాంపియన్ మాగ్నస్ కార్ల్‌సన్‌తో పాటు ఫాబియానో కరువన, ఇయాన్ నెపోమియాచి, బోరిస్ గెల్ఫాండ్ బరిలో ఉన్నారు.